రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా నిజాంపేట్ జడ్పీ హెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు నర్సిములు

దుండిగల్ :నిజాంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పర్మగళ్ల నర్సిములు స్టేట్ రిసోర్స్ పర్సన్ గా ఎంపికయ్యారు. పాఠశాల విద్యశాఖ రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన ఇంటర్వ్యూ, డెమోల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, హైస్కూల్ టీచర్స్ నుంచి సబ్జెక్టుకు పది మంది చొప్పున ఎస్.ఆర్.పి. (స్టేట్ రిసోర్స్ పర్సన్) గా ఎంపిక చేసినట్లు ఈ సందర్భంగా నర్సిములు తెలిపారు. తమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నర్సిములు మాథ్స్ స్టేట్ రిసోర్స్ పర్సన్ గా ఎంపిక కావడంపై హెచ్ఎం రఘునాథ్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

జేఎన్టీయూహెచ్ జేఏసీ మహిళా కమిటీ ఎన్నిక

కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్టీయూహెచ్ జేఏసీ మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం యూనివర్సిటీలో జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షురాలిగా డి.రచన ఉపాధ్యక్షులుగా వి. రచన, సంధ్య కార్యవర్గ అధ్యక్షులుగా జాహ్నవి, సుస్మిత, సెక్రటరీలుగా శిరీష, స్రవంతి, జనరల్ సెక్రెటరీలుగా సాహితీ ప్రియ, సుప్రియ, భార్గవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లుగా ఐశ్వర్య, శివాని, టెక్నికల్ సెక్రటరీగా రిహారిక, సోషల్ సర్వీస్ సెక్రటరీగా మధురిమ, కో – ఆర్డినేటర్లుగా స్ఫూర్తి, శరణ్య, సోషల్ మీడియా ఇన్ చార్జిగా స్నేహ ఎన్నికయ్యారు. యూనివర్సిటీలో విద్యార్థినుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

ఎర్లీబర్డ్ పథకానికి నేడే ఆఖరు

లక్ష్యం రూ.40 కోట్లు వసూలయ్యేనా..?

మియాపూర్, ఏప్రిల్ 29: ఆస్తి పన్ను అడ్వాన్స్‌గా చెల్లించేందుకు ప్రవేశపెట్టిన ఎర్లీ బర్డ్ పథకం గడువు బుధవారం గడువు ముగియనున్నది. జంట సర్కిల్లో చివరి రోజు చెల్లింపు అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏకకాలంలో పన్ను మొత్తం చెల్లిస్తే ఐదు శాతం రీబేటు లభించనున్నది. మరోవైపు 24 గంటల్లో ఈ పథకానికి గడువు ముగుస్తున్న నేపథ్యంలో లక్ష్యం చేరుకోగలమా..? అన్న సంశయం అధికారులలో నెలకొన్నది. జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి సర్కిల్ ఎర్లీ బర్డ్ పథకం కింద రూ . 130 కోట్లు చందానగర్ సర్కిల్ పరిధిలో రూ. 64 కోట్ల మేర ఆస్తిపన్ను వసూళ్ల లక్ష్యాన్ని ఉన్నత అధికారులు నిర్ధారించారు. ఇప్పటివరకు శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో రూ. 100 కోట్లు, చందానగర్ సర్కిల్ పరిధిలో రూ.49 కోట్ల మేర వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నారు. ఇంకా జంట సర్కిల్లో పరిధిలో 24 గంటల్లో రూ. 40 కోట్ల పైన ఆస్తి పన్ను వసూళ్లు కావాల్సి ఉంది అయితే వాణిజ్య భవన దుకాణదారులు పూర్తిస్థాయిలో ఈ పథకం వినియోగానికి ముందుకు రావడం లేదన్న అభిప్రాయం అధికారులలో వ్యక్తం అవుతోంది. మరోపక్క జోనల్ ఉన్నత అధికారి ఆకస్మికంగా బదిలీ కావడంతో గడచిన మూడు నాలుగు రోజులుగా ఎర్లీ బర్డ్ పథకం ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిపై పర్యవేక్షణ, సమీక్ష లేకపోవడంతో కొంతమేర మందగించినట్లు తెలుస్తోంది. అయితే అధికార్లు మాత్రం జంట సర్కిల్లో పథకం కింద ఇచ్చిన లక్ష్యాన్ని గడువులోగా 100 % చేరుకోగలమనే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కేపీహెచ్‌బీ కాలనీ : అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన సంబు రవీందర్‌కు రూ. లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

అల్లాపూర్ : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ఫేజ్ – 2లో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, జహీద్ షరీఫ్ బాబా పాల్గొన్నారు.

అభినందనలు..

కూకట్‌పల్లి క్యాంప్ ఆఫీస్ లో డబ్ల్యూపీసీ స్టేట్ ఓపెన్ చాంపియన్ షిప్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ పోటీల్లో సత్తాచాటిన రవికుమార్, అఖిల్, స్నేహ, ఎం.రాజు ను ఎమ్మెల్యే కృష్ణారావు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శంషీగూడ ఇంద్రహిల్స్ స్నేహ విద్యాసంస్థల చైర్మన్ ఎం.రాజు డబ్ల్యూ పీసీ చైర్‌పర్సన్ రేఖ పాల్గొన్నారు.

ధ్యానాంజనేయ స్వామికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పూజలు

చంపాపేట : కర్మన్‌ఘాట్‌లోని ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని మంగళవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ నిర్వహణ బాధ్యుల సమక్షంలో వారిని మంగళ వాయిద్యాలతో సాదరంగా ఆహ్వానించగా.. స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. వారికి వేద పండితులు, అర్చక బృందం శంకర్ ప్రసాద్, అంబ ప్రసాద్, చంద్రకాంత్ శర్మ, ముత్యాల శర్మ, సంతోష్‌కుమార్, శ్రవణ్‌చే అర్చనలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందజేసి, శాలువాలతో సన్మానించారు. స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగి వెంకటయ్య, మాజీ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మధు సాగర్, యాదిరెడ్డి, మేక సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పూజలో పాల్గొన్న భక్తులు

కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ శ్రీలా పార్క్ ఫ్లైడ్ లోని శ్రీ మదలర్మేల్ మంగ, పద్మావతి సమేత శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో పాటు శ్రీవారిని అమ్మవార్లను పెండ్లి కుమారుని పెళ్లి కుమార్తెలను చేయుట, సాయంత్రం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పరిషత్ దక్షిణ, దీక్షాధారణ, అఖండ దీపారాధన, మృత్యుం గ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణ ఘనంగా జరిగాయి. నేడు(బుధవారం) ప్రత్యేక పూజలతో పాటు 108 కలశములతో ఏకాదశ పలరస స్నాపన, శ్రీవార్ల రాయబార మహోత్సవం ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ కుర్మయ్యగారి కొండలరావు కోరారు.

నీటి మోటర్లు జప్తు చేయరాదు

మూసాపేట : మూసాపేట డివిజన్ పరిధిలోని పేదల ఇండ్లలో వాటర్ మోటార్ల జప్తును నిలిపివేయాలని జలమండలి మేనేజర్ ప్రభాకర్ రావుకు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. వడ్డెర బస్తీ, భరత్ నగర్, ఈడబ్ల్యూఎస్, చైతన్య నగర్, మూసాపేట ఓల్డ్ విలేజ్ ప్రాంతాల్లోని వారు . లో ప్రెషర్ కారణంగా మోటార్ల బిగించాల్సి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు ఇబ్బందులు తలెత్తలేదని, నే డు తలెత్తిన సమస్య తీర్చి సకాలంలో ప్రజలకు సరిపడా నీటిని అందించాలని జలమండలి మేనేజర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. కార్యక్రమంలో తుకారం నరేశ్, అక్బర్ పాల్గొన్నారు.

జలమండలి జీఎంకు వినతి పత్రం అందజేస్తున్న మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను కలిసిన బీఆర్ఎస్ కార్యకర్తలు

సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్, ఏప్రిల్ 29 : ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు మంగళవారం శంభీపూర్ కృష్ణను కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు వివరించి, పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

దివ్యాంగురాలికి కృత్రిమ కాలు వితరణ

ఆర్టిఫిషల్ కాలును అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

మియాపూర్ : పుట్టుకతో దివ్యాంగురాలైన గృహిణి ఇబ్బందులు తెలుసుకున్న భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ వారు సాయం చేయడానికి ముందుకు వచ్చారు. విశాఖపట్నంనకు చెందిన కె.నాగమణికి ఒక కాలు చిన్నగా ఉండడంతో ఆర్టిఫిషల్ కాలును సంస్థ ద్వారా మంగళవారం అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. భర్త చనిపోయి.. ఇద్దరు పిల్లలతో ఇబ్బంది పడుతున్నదని తమ దృష్టికి రావడంతో ఆర్టిఫిషల్ కాలు అందించామన్నారు. నాగమణి మాట్లాడుతూ.. సేవా సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిల్లల చదువు నిమిత్తం దాతలు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరేందర్, మధు, స్వామి, రఘు, కిరణ్ గుత్తికొండ, మెరుగు శివకృష్ణ, నాగరాజు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్‌లో అధికారి వేధింపులు

దుండిగల్ :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఓ కీలక అధికారి వేధింపులతో మహిళా ఉద్యోగులు బేంబేలెత్తుతున్నారు. శానిటేషన్ విభాగంలో 150 మంది , ఇతర విభాగాల్లో మరో 50 మంది మహిళలు పని చేస్తున్నారు. మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా, అమర్యాదగా నడచుకోవడం వేధింపులకు గురిచేస్తున్నట్లు మున్సిపల్ కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. బయోమెట్రిక్ హాజరు నమోదు చేయించకుండా వేధింపులకు గురి చేస్తున్నాడని పేరు చెప్పడం ఇష్టం లేని పలువురు మహిళా ఉద్యోగులు వాపోతున్నారు. ఆయన వేషధారణ సైతం ఓ అధికారిలా కాకుండా పోకిరిలా ఉంటుందని పేర్కొంటున్నారు. భరించలేక కొందరు సిబ్బంది కార్పొరేషన్ పరిధిలోని ఓ మహిళా సంఘం నాయకురాలిని ఆశ్రయించడంతో అతడి వెకిలి చేష్టలు, వేధింపులు బయటకు వెలువడుతున్నాయి. కన్నీటి పర్యంతంతో కొందరు ఉద్యోగులు ఆ మహిళా నేతను ఆశ్రయించి తన పేరు బయటకు రాకుండా చూడండి ప్లీజ్.. ! నాలాంటి వాళ్లు ఎందరో నిజాంపేట్ మున్సిపల్‌లో వేధింపులు ఎదుర్కొంటున్నారని సదరు బాధితులు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం

పని చేసిన ప్రతిచోట వివాదాలే..

నిజాంపేట కార్పొరేషన్‌లో సదరు అధికారి విధులలో చేరకముందు ఆయన పని చేసిన ప్రతి చోట వివాదాలకు సదరు అధికారి కేంద్ర బిందువుగా మారతాడని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఆయన పని చేసిన పలు మున్సిపాలిటీలలోనూ అక్కడి మహిళా సిబ్బంది పట్ల వేధింపులు పాల్పడేవాడని, దీంతో ఉన్నతాధికారులు అతడినీ కొంతకాలం పాటు విధుల్లోంచి తొలగించినట్లు తెలుస్తున్నది. అయినప్పటికీ అతనిలో మార్పు కనిపించకపోగా మరింత చెలరేగిపోతున్నాడని పలువురు వాపోతున్నారు. సదరు అధికారి వ్యవహార శైలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

కొండాపూర్, ఏప్రిల్ 29 : చందానగర్ సర్కిల్ –21 పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపును మంగళవారం డీసీ మోహన్ రెడ్డి సందర్శించారు. కరాటే పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. డీసీ మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం చేకూరుతుందని, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్ : ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన మనోజ్ మెహతో (40) భార్య పిల్లలతో కలిసి నగర శివారు దేవారాంజల్ నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకునే వాడు. ఐదుగురు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందులకు గురై మనస్థాపంతో 28న రాత్రి ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తెలిసిన సమాచారం మేరకు పోలీసులకు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

చెరువులో దూకి ఓవ్యక్తి..

ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ విలేజ్‌కు చెందిన ఏనుగుల రాజశేఖర్(43) 8 నెలల క్రితం కంటి ఆపరేషన్ చేసుకున్నాడు. దీనికి తోడు డయాబెటిస్ పేషంట్ కావడంతో జీవితంపై విరక్తి చెందాడు. 27న సాయంత్రం వాకింగ్‌కు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకడంతో పాటు బంధువులు, స్నేహితులను ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో జీడిమెట్ల పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో జీడిమెట్ల డివిజన్ ఎన్నా చెరువులో మృతదేహం తేలడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి బాధిత కుటుంబానికి సమాచారం ఇవ్వగా గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

విద్యుదాఘాతంతో అక్కడికక్కడే..

విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సాకు చెందిన కపూర్ చాన్ కట్టా (32) కొన్నేండ్ల కింద నగరానికి వచ్చి గుండ్ల పోచంపల్లిలో భార్య, ఇద్దరు పిల్లలతో ఉంటున్నాడు. కొంపల్లిలోని నూజివీడు సీడ్స్ వెనకాల ఇటుకల బట్టిలో పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి మట్టిని తడపడానికి మోటర్ వేసి బంద్ చేయడానికి వెళ్లినపుడు విద్యుదాఘాతానికి గురైనాడు. యజమాని సాంబశివరావు నిర్లక్ష్యంగా నీటిబోర్ స్టార్టర్ మోటర్‌ను తడి ప్రదేశంలో పెట్టడంతోనే ఘటన జరిగిందని మృతుడి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యా దు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

దుండిగల్ : మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. గాగిల్లాపూర్ తండా –2 లోని రాంకీ డంపింగ్ యార్డ్‌ని సందర్శించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వెలువడే చెత్తను ప్రాసెసింగ్ చేయటానికి అవసరమైన సలహాలు, సూచనలు తెలియ చేశారు. డంపింగ్ యార్డ్ నుంచి చెత్తాచెదారం బయటకు రాకుండా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించిచారు. కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, గండి మైసమ్మ దుండిగల్ తాసిల్దార్ మతిన్, బాచుపల్లి తహసిల్దార్ పూల్ సింగ్, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

చికిత్స పొందుతూ గుర్తుతెలియని మహిళ మృతి

మియాపూర్ , ఏప్రిల్ 29: వాహనం ఢీకొని తీవ్రగాయాల పాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి (45) చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే చేసుకున్నది. మియాపూర్ మదీనాగూడ మైత్రి కమాన్ పరిసరాలలో బిక్షాటన చేసుకుంటూ ఉండే ఓ మహిళను సోమవారం రాత్రి డీసీఎం వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాల పాలైన గుర్తు తెలియని మహిళను వైద్యం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సదరు మహిళ మంగళవారం మృతి చెందినట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కమిషనర్ ఆఫీస్‌లో అంబేద్కర్ ఫొటో తొలగింపు తగదు

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాంబర్‌లో అంబేద్కర్ ఫొటో తొలగింపు తగదని దళిత సంఘాల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటాన్ని తొలగించి, సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఈ విధంగా వ్యవహరించడాన్ని ఏ విధంగా చూడాలని ప్రశ్నించారు. కమిషనర్ వెంటనే స్పందించి అంబేద్కర్ ఫొటోను తన చాంబర్ లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

అనుమతి లేని కళాశాలపై చర్య తీసుకోవాలి

మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కిషన్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కుత్బుల్లాపూర్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో బన్సల్ క్లాసెస్ ప్రైవేట్ జూనియర్ కళాశాల అధికారిక అనుమతులు లేకుండానే విద్యార్థుల అడ్మిషన్లు తీసుకుంటూ తరగతులు నిర్వహిస్తోందని దీనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ.. పలు విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఒక్క బ్రాంచ్‌కు మాత్రమే.. అనుమతి తీసుకుని, పదుల సంఖ్యలో బ్రాంచ్‌లను నడుపుతూ, తల్లిదండ్రులపై యాజమాన్య ఒత్తిడి తేవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. బన్సల్ జూనియర్ కళాశాలపై చట్టపర, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. పొన్నం ముత్యం గౌడ్, మాదిగ విద్యార్థి హక్కుల సంఘం ప్రెసిడెంట్ డా. దూడపాక సురేశ్, బహుజన విద్యార్థి సంఘం డా. జనగామ సంతోష్, తెలంగాణ స్టూడెంట్ రైట్స్ ఫెడరేషన్ – అధ్యక్షులు వెంకటేశ్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థి అదృశ్యం

శేరిలింగంపల్లి : హెచ్‌సీయూ విద్యార్థి కనిపించకుండా పోయిన ఘటన గచ్చిబౌలి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం, చింతకాని, పాతర్లపాడుకు చెందిన జీవన్, రాధ దంపతుల పెద్ద కుమారుడు గార్లపాటి దినేశ్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్స్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సౌత్ క్యాంపస్‌లోని కే హాస్టల్‌లో ఉంటున్నాడు. రూంలో దినేశ్‌తోపాటు ఉంటున్న తోటి సహచరుడు ఇటీవల దెబ్బ తగలండంతో ఊరికి వెళ్లిపోయాడు. 27న దినేశ్ తల్లిదండ్రులకు ఐ లవ్ యూ డాడీ.. ఐ లవ్ యూ మమ్మీ.. అంటూ ఇద్దరికి మెసేజ్ పెట్టాడు. కాసేపటికి స్విచ్ఛాఫ్ చేసి ఉంది. తల్లిదండ్రులు యూనివర్సిటీలో ఆరా తీయగా శుక్రవారం ద్విచక్ర వాహనం పై ఫ్రెండ్‌తో బయటకు వెళ్లాడని తెలుసుకున్నారు. ఇటీవల తల్లిదండ్రులకు చెప్పకుండా ఢిల్లీ, చెన్నై వెళ్లినట్లు తెలుసుకున్నారు. అతడి స్నేహితులకు ఫోన్ చేసినా ఆచూకీ లభించలేదు. తండ్రి ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, Mr. B.Sai Ram, this notice is hereby given to the general public that my client is the owner of the property being Premises bearing House No. 8-4-379/120/A, consisting of Ground + Two (2) Upper Floors, admeasuring 106 Sq.Yds., in Survey No. 127, Situated at N.R.R. Puram Colony, Site 1, Borabanda, Hyderabad, Telangana State, having acquired the same vide Registered Gift Settlement Deed bearing Doc. No: 5610 of 2015 dated 05.12.2015 from Mrs. D.Maruthi alias D. Malathi

It is informed to the general public that, my client has lost/misplaced the original link title document of the property i.e Registered Sale Deed bearing document No. 2622 of 1984 dated 17.11.1984 in favour of Mr. M. Venkaiah and the same is not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deeds, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 15 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Date: 29.04.2025

Sd/- **SRIRAM REGANI,**
Advocate
Flat no # 307, MNK'S Vittal's Central Court, New Bhoiguda, Secunderabad, PIN Code # 500003.
Contact # 9849781090

GENERAL PUBLIC NOTICE

On behalf of My Client Sri Y.Hema Chandra, S/o. Ravi Prasad, Plot Nos. 11 & 12, Amar Society, Kavuri Hills, Madhapur, Hyderabad, it is hereby informed to General Public that during his travelling from Kondapur to his Office situated in the above address on 26-04-2025 a bag containing the Original deeds bearing Nos. 4972/2015 Dated 30-10-2015, Registered in the Office of SRO, Saroornagar & 19724/2006 Dated 25-09-2006, 24661/2006 Dated 18-11-2006, 11032/2005 Dated 22-09-2005 and 11567/2007 Dated 22-12-2007, all Registered in the Office of SRO, Champapet. If found by any one, kindly handover to the following address or above stated my client's Office address.

Sd/- CHAKILAM SESHAGIRI RAO, Advocate
H.No. 5-5-533, Plot No. 18, Abhyudayanagar, Chinthalkunta, L.B. Nagar, Hyderabad-500 074,
Mobile No. 91 8008300478.